Happy 75th Independence Day

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption

తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 29 -8-2025 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# ఖాళీ ప్లాట్లకు.. నకిలీ డాక్యుమెంట్లు

**ఫేక్ డెత్ సర్టిఫికెట్లు.. కోర్టు ఆర్డర్ కాపీలు.. పాస్‌పోర్టులతో తయారీ**

**పోలీసులకు చిక్కిన ముఠా.. కీలక నిందితులపై గతంలోనూ కేసులు**

**5 కోట్ల విలువైన ప్లాట్లు కాజేసేందుకు కుట్ర**

యజమానులు చనిపోయినట్లు డెత్, వారసత్వపు, కోర్టు ఆర్డర్లు ఇచ్చినట్లు నకిలీ సర్టిఫికెట్లు తయారు చేస్తూ నకిలీ మనుషులతో అమాయకుల ప్లాట్లను కొట్టేస్తున్న ఘరాన ముఠాను భువనగిరి ఎస్ఓటీ, కీసర పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేశారు. నకిలీ పత్రాలతో రూ. 5 కోట్ల విలువైన ప్లాట్లను ఖాళీ చేసేందుకు టెండర్ వేసిన 8 మంది పాత నేరస్తుల ముఠాను పట్టుకోగా మరో 10 మంది పరారీలో ఉన్నారు.రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు కథనం ప్రకారం కీసర మండలం రాంపల్లి గ్రామానికి చెందిన బీగూడెమ్ అరవింద్, సంపంగి సురేశ్, ఈగ హరి ప్రసాద్ రాంపల్లి గ్రామ పరిసరాల్లో ఉండే ఖాళీ ప్లాట్లకు నకిలీ పత్రాలు తయారు చేసి వాటిని కొట్టేయాలని పథకం వేశారు. ఇందులో భాగంగా ఆ గ్రామ శివారులో బౌండరీలు, ఫెన్సింగ్ లేని ఖాళీ ప్లాట్లను గుర్తించి, వాటికి సర్టిఫైడ్ కాపీలు, ఈసీలు సేకరిస్తారు. అందులో యజమానులు వృద్ధులై ఉండి, ఎవరికీ అమ్మకుండా వాళ్ల పేర్లతోనే ఉన్న వాటిని గుర్తిస్తారు.



# నోటీస్లకు పరిమితం అయినా టౌన్ ప్లానింగ్ అధికారులు

**నోటీస్ల పేరు తో కాలయాపన చేస్తున్న అధికారులు**

**అక్రమ నిర్మాణాలకు అడ్డేది..!**

**అనుమతులు లేకుండా నిర్మాణాలు**

**ప్రశ్నిస్తే బెదిరించేందుకు యత్నాలు**

**చర్యలు తీసుకోవడానికి వెనుకాడుతున్న అధికారులు**

**చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న ప్రజలు**



# గుయ్.. గుయ్..

**వరంగల్ నగరంలో దోమల స్వైర విహారం**

**విషజ్వరాల పాలవుతున్న ప్రజలు**

**రాత్రిళ్లు లోతట్టు ప్రాంతాల ప్రజల జాగారం**

**నిర్లక్ష్యంలో మునిసిపల్ మలేరియా విభాగం**

**నామమాత్రంగా నాసిరకం మందు ఫాగింగ్**

**ఆరు మాసాలుగా బయాలజిస్ట్ పోస్టు ఖాళీ**

**మేయర్, కమిషనర్ పట్టించుకోవాలని ప్రజల వేడుకోలు**

వరంగల్ వరంగల్ నగరంలో దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు డ్రైనేజీలు, ఖాళీ ప్లాట్లు, చెరువులు, కుంటలలో నీరు నిలిచి ఉండడం వల్ల దోమల లార్వా వృద్ధి చెంది ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. కొన్ని కాలనీలతో పాటు లోతట్టు ప్రాంతాల ప్రజలు రాత్రి సమయంలో జాగారం చేయాల్సిన పరిస్థితి ఉందని తెలిపారు. వర్షాకాలంలో డెంగీ, మలేరియా, విషజ్వరాలు పెరుగుతాయని రాష్ట్ర ప్రభుత్వం ముందస్తుగానే హెచ్చరించినా ఇక్కడి సిబ్బంది పట్టించుకోకపోవడంతో దోమల బెడద అధికమవున్నట్టు తెలుస్తోంది. మునిసిపల్ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ప్రజలు వరంగల్ ట్రైసిటీసతోపాటు విలీన గ్రామాల్లో ప్రతీ ఇంటి నిండా జ్వరపీడితులే కనిపిస్తున్నారు. గత యేడాది ట్రైసిటీలో 128 డెంగీ, 24 మలేరియా కేసులు నమోదు కాగా, ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభం నుంచి ఇప్పటికే నగరంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులకు ప్రజలు క్యూ కడుతున్నారు. ఇప్పటికే 55 డెంగీ కేసులు నమోదైనట్టు తెలిసింది. ఇంట్లో ఒక్కరికి జ్వరం సోకిందంటే అందరికీ సోకుతోంది. కొన్ని ఇళ్లలో డెంగీ, మలేరియా, చికెన్‌గున్యా, జలుబు, దగ్గుతోపాటు చివరికి ప్లేట్‌లైట్స్ తగ్గిపోయి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. మలేరియా సిబ్బంది బాధ్యతారాహిత్యంతో ఇదంతా జరుగుతోందని ప్రజలు భావిస్తున్నారు. ప్రస్తుతం 14 లక్షల పైచిలుకు జనాభా కలిగిన వరంగల్ నగరంలో ప్రజలకు సరిపడా సిబ్బంది లేకపోవడం.. ఉన్న సిబ్బందిలో కూడా చాలామంది విధులకు డుమ్మా కొట్టడం వల్ల దోమలను నియంత్రించేందుకు చేయాల్సిన ఫాగింగ్, స్ప్రే, ఆయిల్ బాల్స్ పనులు కుంటుపడుతున్నాయి. ఇటీవల ప్రతీ డివిజన్‌లో ఫాగింగ్ చేసే హ్యాండ్ మిషన్‌లను రికవరీ చేసుకుని నగరం మొత్తం నాలుగు ఆటోలతో ఫాగింగ్ చేయడంతో దోమలు

మిగతా 2లో

# యూరియా కోసం బారులు తీరిన రైతులు , దొరకక తిరిగి వెళ్తున్న రైతులు

## రైతులకు సహాయం చేయడం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయి...!

## రైతులను ఇబ్బంది పెడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు - ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

## జిల్లా కలెక్టర్ తో ఫోన్ లో మాట్లాడిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్) :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు యూరియా సరఫరా లో విఫలం చెందిందని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం,రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతను సకాలంలో యూరియా పంపిణీ చేయకుండా రైతులను హరిగోస పెడుతున్నాయన్నారు.యూరియా కోసం రైతులు యూరియా కోసం ఉదయం నుంచి బారులు తీరుతున్నారన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఇబ్బందులు పెడుతున్నారన్నారు. మహేశ్వరం,కందుకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యాలయాల వద్ద, రైతులు యూరియా కోసం క్యూ లైను కట్టారు.యూరియా సమస్య గురించి సబితా ఇంద్రారెడ్డి రైతులను అడిగి తెలుసుకున్నారు.పోలీసుల చేత రైతులకు టోకన్లు ఇస్తున్నారన్నారు.రైతుల నుంచి ఆధార్ కార్డు,భూమి పాస్ పుస్తకం జీరాక్స్ తీసుకొని స్లిప్ పద్ధతిలో యూరియాను సరఫరా చేస్తున్నారు.మరో ప్రక్క బ్లాక్ మార్కెట్లో యూరియాను అమ్ముతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు.గత ప్రభుత్వ హయాంలో మాజీ సీఎం కేసీఆర్ వాన చినుకులు పడగానే అన్నదాతకు రైతు బంధు వేసే వారన్నారు.ప్రభుత్వం దగ్గర,వ్యవసాయ శాఖ అధికారుల దగ్గర సరియైన సమాచారం లేదన్నారు.ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నోటీస్లకు పరిమితం అయినా టౌన్ ప్లానింగ్ అధికారులు



**గండిపేట్, (క్రైమ్ మిర్రర్) :** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో మున్సిపల్ శాఖ అధికారులు అక్రమాలను అడ్డుకోవడంలో వైఫల్యం చెందుతున్నారు. ఇప్పటికే సర్కిల్ కార్యాలయంలో విధులు నిర్వహించే సిబ్బంది అమ్యామ్యాలకు లోబడి పని చేస్తున్నారంటూ ఇటీవల ఫిర్యాదులు వెళ్తున్నా అధికారులు మాత్రం తీరు మర్చుకోకుండా వ్యవహరిస్తున్నారని భోగట్టా. అందుకు అనుగుణంగా ఇటీవల అధికారులు ఏసీబీ అధికారులకు పట్టుబడటమే నిదర్శనమని ప్రజలు తెలుపుతున్నారు. ప్రధానంగా టౌన్ ప్లానింగ్ విభాగం అధికారుల నిర్లక్ష్యం తారా స్థాయికి చేరడంతో అక్రమ నిర్మాణాదారులు రెచ్చిపోతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కేవలం అమ్యామ్యాలకు లొంగిపోయి అక్రమాలకు సహకరిస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. స్థానికంగా అక్రమ నిర్మాణాలు సెల్లార్లను చేపడుతున్న అధికారులు అడ్డుకోవడంలో వైఫల్యం చెందుతున్నారు. అనుమతులు లేకుండా సెల్లార్లను తవ్వడం అక్రమంగా కట్టడాలను నిర్మించడం పట్ల స్థానికంగా తీవ్ర వ్యతిరేకత వస్తున్నప్పటికీ అధికారులు స్పందించడం లేదంటూ చర్చ జరుగుతుంది. ఇందుకు బలం చేకూర్చేలా అధికారుల వ్యవహారిస్తున్నట్లు ప్రజలు మండిపడుతున్నారు. అధికారులు అక్రమ నిర్మాణాలను గుర్తించి చర్యలు తీసుకుంటే సెల్లార్లను తవ్వడం, అక్రమంగా నిర్మాణాలను చేపట్టడాన్ని అరికట్ట కలిగే వారిని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై వార్త కథనాలు ప్రచురితం అయినప్పటికీ ఎలాంటి స్పందన లేదు. అక్రమంగా సెల్లార్లు నిర్మించడం వల్ల అనేక ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉందని ప్రజలు తెలుపుతున్నారు. అయినా అధికారులకు కనీసం చీమకుట్టినట్టు కూడా లేదంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ గగన్ పహాడ్ లో షెడ్లను నిర్మిస్తున్నారు. అయినా అధికారులు పట్టించుకోవడం లేదంటూ స్థానికులు తెలుపుతున్నారు. దీంతోపాటు అరాంఘర్ లో సెల్లార్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలుస్తుంది. అయినా వాటిని సైతం అధికారులు చూసి చూడనట్లుగా వదిలేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మామూళ్లకు అలవాటు పడి వదిలేసారని కొందరు ఆరోపిస్తే, మరికొందరు సరైన సిబ్బంది లేక ఈ నిర్మాణాలపై దృష్టి సారించడం లేదంటూ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా అధికారుల నిర్లక్ష్యంతో స్థానికంగా అక్రమ నిర్మాణాలు సెల్లార్లను విచ్చలవిడిగా ఏర్పాటు చేస్తున్నారని అందరికీ అర్థమవుతుంది.

**కాసుల కోసమేనా..!**

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు, సెల్లార్లను ఏర్పాటు చేస్తున్నా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. ఎవరికి వారు తోచిన విధంగా మామూళ్లను వసూలు చేస్తూ అక్రమాలకు సహకరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంత తతంగం, ఆరోపణలు ఎన్ని వచ్చినా అధికారుల మౌనం మాత్రం పలు అనుమానాలకు బలం చేకూరుస్తుంది. ఇప్పటికైనా అధికారులు తీరు మార్చుకొని అక్రమ నిర్మాణాలపై ఉక్కు పాదం మోపి నిర్మాణదారుల తిక్క తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.



## వివేకానంద నగర్ రోడ్ నెంబర్ 5 బాల గణేష్ ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు”

హైదరాబాద్:- అల్లాపూర్ డివిజన్ వివేకానంద నగర్ రోడ్ నెంబర్ 5 పరిధిలో. బాల గణేష్ ఉత్సవ కమిటీ నవులూరి రోశయ్య, ఆధ్వర్యంలో రెండో రోజు ప్రత్యేక పూజలలో పాల్గొన్న కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు,అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబేగా గౌసిద్దీన్, మందాడ శ్రీనివాసరావు, మరియు వివేకానంద నగర్ అధ్యక్షులు బుల్లి శ్రీనివాసరావు హాజరయ్యారు.

## గణపయ్య లడ్డు ఆనంద ఉత్సవం



హైదరాబాద్ ఈ వివేకానంద నగర్ :-బాల గణేష్ ఉత్సవ కమిటీ 2024 సంవత్సరంలో చిలువేరు రాహుల్ మొదటి లడ్డు 50 వేలకు పాడిన సందర్భంగా. సుఖశాంతులతో అష్టైశ్వర్యాలతో అంత మంచే జరిగిందంటు సంతోషం వ్యక్తం చేస్తూ ఆ గణేష్ ని ఆశీస్సులు ఎల్లవేళలా న కుటుంబానికి ఉండాలని లడ్డు డబ్బులు కమిటీ వాళ్ళకి అందజేశారు.

విజృంభిస్తున్నట్టు ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రతీ నెల డీజిల్, పెట్రోల్‌తో పాటు దోమలు వృద్ధి చెందకుండా వాడే బెటెక్స్ టెమోపాస్, మలాథిన్ స్ప్రే చేయకుండా, ఆయిల్ బాల్స్, గంబూషియా చేపలు వేయకుండానే బిల్లులు కాజేస్తూ బల్దియా ఆదాయానికి గండికొడుతున్నట్టు తెలుస్తోంది.

# గుయ్.. గుయ్..

గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66 డివిజన్‌లకు డివిజన్‌కు ఒకటి చొప్పున బల్దియా నిధుల నుంచి రూ.50లక్షలు వెచ్చించి చిన్న ఫాగింగ్ మిషన్లు, రూ.30లక్షలతో 4 ఫాగింగ్ ఆటోలు కొనుగోలు చేశారు. ప్రజల ఆరోగ్యం కోసం నగరంలో దోమలు, క్రిమికీటకాలను నియంత్రించేందుకు 60 మంది ఔట్‌సోర్సింగ్ సిబ్బంది, 90 మంది కాంట్రాక్టు సిబ్బంది, 25 మంది ప్రభుత్వ సిబ్బంది మలేరియా విభాగంలో పనిచేస్తున్నారు. వీరితో పని చేయించేందుకు ప్రధాన భూమికను పోషించే బయాలజిస్ట్ లేక పోవడంలో సీఎంహెచ్‌వో రాజారెడ్డి అదనపు బా?ధ్యతలు నిర్వర్తిస్తున్నాడు. కాగా, ఇద్దరు హెల్త్ ఇన్‌స్పెక్టర్లు, 8మంది హెల్త్ అసిస్టెంట్లు, ఇ ద్దరు కంప్యూటర్ ఆపరేటర్లు పని చేస్తున్నారు. అయితే గతంలో చిన్న ఫాగింగ్ మిషన్‌లకు రోజుకు 5 లీటర్లు డీజిల్, ఒక లీటర్లు పెట్రోల్ ఇచ్చి ఇద్దరు సిబ్బందిని కేటాయించేవారు.

# అర్హులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేసిన బండి రమేష్

**కూకట్ పల్లి, ఆగస్ట్ 28 (క్రైమ్ మిర్రర్) :**కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ రాజు కాలనీ కి చెందిన రాసమల్ల అనసూయ (69) భార్య రాసమల్ల కొమ్ములు, అనారోగ్యం కారణంగా నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స చేరారు. వారికి (స్టంట్, ఐ వి ఎల్ బెలూన్) సర్జరీ చేయాలని సూచించడం తో వారి కుమారుడు రాజేందర్ కూకట్ పల్లి లోని గొట్టుముక్కల వెంకటేశ్వర రావు కార్యాలయంలో సంప్రదించగా బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహానిది కి దరఖాస్తు చేయించారు. ప్రభుత్వ పెద్దల సహకారంతో వారికి ఎల్ ఓసి ద్వారా రూ.4లక్షల రూపాయలు మంజూరు అయినాయి. ఆ మంజూరి పత్రాన్ని కూకట్ పల్లి కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ చేతుల మీదుగా వారి కుమారుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గొట్టుముక్కల వెంకటేశ్వర రావు మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ లక్ష్మయ్య, కొప్పిశెట్టి దినేష్, సాధు



ప్రతాప్ రెడ్డి, గంధం రాజు, ఆకారం అనిల్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి కుమారుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, బండి రమేష్ కి, గొట్టుముక్కల వెంకటేశ్వర రావు కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# విద్యుత్ భారాలను ప్రభుత్వం తగ్గించాలి

**సిపిఎం పార్టీ రాజేంద్రనగర్ మండల కమిటీ సభ్యులు బచ్చలకూర స్వామి, పిసికె భాస్కర్లు**

**గండిపేట్(క్రైం మిర్రర్):** విద్యుత్ భారాలను ప్రభుత్వం తగ్గించాలని రాజేంద్రనగర్ మండలం కాటేదాన్ చౌరస్తాలో విద్యుత్ పోరాట అమరవీరులకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలను ఏర్పాటు చేసి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఎం పార్టీ రాజేంద్రనగర్ మండల కమిటీ సభ్యులు బచ్చలకూర స్వామి, పిసికె భాస్కర్లు మాట్లాడుతూ విద్యుత్ పోరాటంలో అసువులు బాసిన అమరవీరులు రామకృష్ణ, విష్ణువర్ధన్, బాలస్వామి అమరులైయ్యారన్నారు. స్మార్ట్ మీటర్లను బిగించడం ద్వారా విద్యుత్ సంస్థలు కార్పొరేట్ సంస్థలకు లాభం చేస్తూ అదే సమయంలో సామాన్యులపై అదనపు భారాలు వేస్తుందన్నారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ప్రభుత్వం పూర్తిగా విరమించుకోవాలని డిమాండ్ చేశారు. 2000 ఆగస్టు 28వ తేదీన బషీరాబాగ్ కాల్పుల్లో మరణించిన ఉద్యమ పోరాట యోధులను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. పేద ప్రజలను దోపిడికి గురి చేసే ప్రభుత్వ విధానాలను వామపక్షాలు ఐక్యంగా ఎదుర్కోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యుత్తు పంపిణీ, నిర్వహణ వ్యవస్థలను ప్రభుత్వం



ప్రైవేటు సంస్థలకు అప్పగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వ ప్రైవేటీకరణ విధానాలు వల్ల వేలాధి మంది ఉద్యోగులు రోడ్డున పడుతున్నారన్నారు. స్మార్ట్ మీటర్లు బిగించడం వల్ల ప్రస్తుతం మీటర్లు రీడింగ్ తీస్తూ ఉపాధి పొందుతున్న వాళ్లందరూ ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవాల్సిన దుస్థితి ఎదురవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాజేంద్రనగర్ మండల నాయకులు ప్రవీణ్, సచిన్, శశికాంత్, దత్తు, శ్రీనివాస్, సాయి, జాంగిర్ తదితరులు పాల్గొన్నారు.


# సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ అల్దాస్ జానయ్య**

**గండిపేట్(క్రైం మిర్రర్):** మన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ అల్దాస్ జానయ్య అన్నారు. విద్యార్థుల సంక్షేమం కోసం ఎంతటి మెట్లు ఎక్కాల్సి వచ్చినా ఎక్కుతానని, ఎంతటి పూజలు చేయాల్సి వచ్చినా చేస్తానని ఆయన అన్నారు. విద్యార్థుల ఆత్మీయ స్వాగతాన్ని స్వీకరించి మమరాకాన్ని చూపుతూ విద్యార్థులతో కలిసి గణనాథుడి పూజల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. అకుంఠిత దీక్షతో, దృఢసంకల్పంతో అనుకున్న లక్ష్యంతో ముందుకు వెళ్తే దైవబలం కూడా తోడు అవుతుందని విద్యార్థులకు మనో ధైర్యాన్ని ఇచ్చారు. ఎల్లప్పుడూ వెనుదన్నుగా నిలిచే ఆత్మీయ ప్రొఫెసర్ డాక్టర్ ఉపేందర్, పీజీ, పీహెచ్‌డీ హాస్టల్ వార్డెన్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పూజల్లో స్టూడెంట్ జేఏసీ ప్రెసిడెంట్ రాజ్‌కుమార్, మనోజ్, శివరాం, లోకేష్, సురేందర్, శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.







## మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 28 (క్రైమ్ మిర్రర్) :**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం నియోజకవర్గ పరిధిలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 20, 21, 22, 23 డివిజన్లలో శ్రీ సాయి నగర్, దేవేందర్ నగర్, ఆదిత్య కాలనీ, బాచుపల్లి డబల్ బెడ్ రూమ్స్, రామకృష్ణ ఎంక్లేవ్, వాసవి లేఔట్, ప్రశాంతి గోల్డెన్ హిల్స్ స్మశాన వాటికల నిమిత్తం, పలు సమస్యలపై అడిషనల్ కలెక్టర్ కి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి వినతి పత్రం అందించారు. సానుకూలంగా స్పందించిన అడిషనల్ కలెక్టర్ అతిత్వరలో వారి సమస్యని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, డివిజన్ నాయకులు, సీనియర్ నాయకులు, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతర పోరాటం



**నూతనకల్:(క్రైమ్ మిర్రర్):** విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం వెంకేపల్లిలో విద్యుత్ అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈనాటి కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు బత్తుల జనార్ధన్ సూడి మధుసూదన్ రెడ్డి, ఎర్ర ఉప్పల్ రెడ్డి ఉమా లింగమ్మ, పాల్వాయి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## మణికొండలో విద్యుత్ అమరవీరులకు విప్లవ జోహార్లు

**గండిపేట్(క్రైం మిర్రర్):** బషీర్‌బాగ్‌లో పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని 2000 ఆగస్టు 28న నిరసన కార్యక్రమంలో వీరమరణం పొందిన విష్ణువర్ధన్‌రెడ్డి, రామకృష్ణ, బాలస్వామి అమరవీరులకు గండిపేట్ మండలం మణికొండ మున్సిపాలిటీలో సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలను ఏర్పాటు చేసి పూలమాలలు వేసి విప్లవ జోహార్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎస్.మల్లేష్, కార్యవర్గ సభ్యులు ఎం.శంకరయ్య, ఎం.బాబురావు, డి.శ్రీనివాస్, కౌన్సిల్ సభ్యులు రాములుగౌడ్, నాయక్, శ్రీను, శంకర్, వెకన్న తదితరులు పాల్గొన్నారు.



# వరద నీటితో నిండుకుండలా జంటజలాశయాలు

**ఉస్మాన్‌సాగర్ ఎనిమిది గేట్ల ద్వారా, హిమాయత్‌సాగర్ మూడు గేట్ల ద్వారా నీటిని విడుదల చేస్తున్న అధికారులు**

**గండిపేట్(క్రైం మిర్రర్):** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు వరద నీరు జంటజలాశయాలకు భారీగా వచ్చి చేరుతుంది. దీంతో జలమండలి అధికారులు జంట జలాశయాల గేట్లను ఎత్తి దిగువకు వరద నీటిని పంపిస్తున్నారు. ఉస్మాన్‌సాగర్ పూర్తిస్థాయి నీటి మట్టం 1790 అడుగులు కాగా ప్రస్తుతం వాటర్ లెవల్ 1789.95 అడుగులుగా ఉంది. ఇన్‌ఫ్లో 900 క్యూసెక్కులు ఉందని అధికారులు తెలిపారు. దీంతో ఎనిమిది గేట్లను మూడు ఫీట్ల మెర ఎత్తి నీటిని దిగువకు పంపుతున్నారు. అవుట్ ఫ్లో 2704 క్యూసెక్కులుగా నమోదై ఉంది. హిమాయత్‌సాగర్ పూర్తిస్థాయి నీటి మట్టం 1763.50 అడుగులు కాగా ప్రస్తుతం వాటర్ లెవెల్ 1763.30 అడుగులుగా ఉంది. దీంతో అధికారులు మూడు గేట్లను ఒక ఫీట్ మేర ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు.

# మార్కండేయనగర్‌లోని గణనాథుడికి భక్తిశ్రద్ధలతో పూజలు




**గండిపేట్(క్రైం మిర్రర్):** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని మార్కండేయనగర్‌లో గణనాథుడి పూజలు వైభవంగా జరుగుతున్నాయి. కాలనీలో ప్రతిష్ఠించిన గణనాథుడికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి తమ మొక్కులను చెల్లించుకుంటున్నారు. వేధపండితుల మంత్రోచరణాల మధ్య స్వామి వారికి పూలు, పండ్లు, నైవేద్యం సమర్పించారు. ఈ పూజల్లో మార్కండేయనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, నవోదయ యూత్ అసోసియేషన్ సభ్యులు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలదరికి విఘ్నాలు తొలగి విజయాలు కలగాలి

**రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్**

**గండిపేట్(క్రైం మిర్రర్):** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లోని గణేష్‌నగర్ బంగారు మైసమ్మ దేవాలయంలో గణనాథుడికి మొదటి రోజు పూజల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలందరీకి విఘ్నాలు తొలగి విజయాలు కలిగేలా ప్రజలందరీకి ఆ గణేషుడి ఆశీస్సులు ఉండాలని మనసారా కోరుకుంటూ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.



# ప్రతి పెన్షన్ దారుకు రాష్ట్ర ప్రభుత్వం రూ 40 వేల బాకీ

**ఎమ్మార్పీఎస్ రాయికల్ మండల ఇంచార్జి నక్క సతీష్ మాదిగ...**



**జగిత్యాల జిల్లా ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో పెన్షన్లు పెంచుతానని హామీ ఇచ్చి 20 నెలలు గడుస్తున్నాయని అయినా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలపై కన్నెత్తి చూడడం లేదని ఎమ్మార్పీఎస్ రాయికల్ మండల ఇంచార్జి నక్క సతీష్ మాదిగ ఆరోపించారు.రాష్ట్రంలో ప్రతి పెన్షన్ దారులకు నలభై వేల రూపాయలు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం బాకీ ఉందని ఆయన అన్నారు.ఎమ్మార్పీఎస్ రాయికల్ మండల ఇంచార్జి నక్క సతీష్ మాదిగ, మండల అధ్యక్షులు దొబ్బల వేణు గోపాల్ ఆధ్వర్యంలో గురువారం మండలం లోని ధర్మాజీపేట్ గ్రామంలో వృద్ధులు వికలాంగులతో ఒంటరి మహిళలు, సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు దుమాల గంగారం హాజరై మాట్లాడుతూ వికలాంగులకు 4000 నుండి 6000 వరకు,వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు బీడీ కార్మికులు చేనేత కార్మికులు, ఆసరా చేయూత పెన్షన్లను 2000 నుండి 4000 వరకు పెంచుతామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి నమ్మించి అధికారంలోకి వచ్చి దాదాపు 20 నెలల తర్వాత కూడా ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లు పెంచకుండా బకాయిలను చెల్లించకుండా పెన్షన్ దారులను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరును నిరసిస్తూ సెప్టెంబర్ 9న హైదరాబాదులో జరగబోయే మహాగర్జన విజయవంతం చెయ్యడంలో భాగంగా మండల సెప్టెంబర్ 01 న రాయికల్ సన్నాహక సదస్సు నిర్వహిస్తున్నామని ఈ సభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ వస్తున్నారని రాయికల్ మండల పెన్షన్ దారులు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ జిల్లా ఉపాధ్యక్షులు బోనగిరి కిషన్, దొబ్బల వేణు, మోతె రాజన్న, గంగరాజాం, ఎల్లయ్య, లక్ష్మణ్, రాకేష్, రఘు, గణేష్, మహేష్, లక్ష్మి, మల్లేశ్వరి, గంగు,దివ్యాంగులు పెన్షన్ దారులు తదితరులు పాల్గొన్నారు.

# అమీనాబాద్ లో ఘనంగా గణేష్ నవరాత్రులు ప్రారంభం

**గోళ్ల నరేష్ కుమార్,నవ్య దంపతులు**

**అనంతగిరి, ఆగస్టు 28 ( క్రైమ్ మిర్రర్):** కోదాడ నియోజకవర్గం అనంతగిరి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో గణేష్ నవరాత్రుల సందర్భంగా వినాయక విగ్రహాలను బుధవారం ప్రతిష్టించారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఆయా మండపాల వద్దకు వినాయక విగ్రహాలను భారీ ఊరేగింపుతో తీసుకెళ్లారు.అమీనాబాద్ బస్టాండ్ సెంటర్ లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహా దాత గోళ్ళ నరేష్ కుమార్, నవ్య దంపతులు కమిటీ సభ్యులకు అందజేశారు అనంతరం పురోహితులు తీర్ధం వెంకటేశ్వర శర్మ తో వేద పండితుల మంత్రోచ్చారణతో గణేష్ విగ్రహాన్ని ప్రతిష్టించి తొలి పూజ అందించి విఘ్నేశ్వరుడికి హారతి ఇచ్చి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలని గ్రామం సుభిక్షంగా ఉండాలని



వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీ ఎన్నికల ఏర్పాట్లు ప్రారంభం

**ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలు నోటీసు బోర్డులపై**

**మిర్యాలగూడ ఆగస్టు 28(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ ఎన్నికల..2025 షెడ్యూల్ విడుదల నేపథ్యంలో, మిర్యాలగూడ మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో ముసాయిదా ఓటర్ల జాబితా మరియు పోలింగ్ కేంద్రాల వివరాలను గురువారం నుంచి నోటీసు బోర్డులపై ప్రదర్శించారు. ఈ విషయాన్ని మండల ఎంపీడీఓ ఎం.శేషగిరిశర్మ తెలిపారు.మిర్యాలగూడ మండలంలోని 46 గ్రామపంచాయతీలలో 394 వార్డులకు గాను మొత్తం 55,180 మంది ఓటర్లు ఉన్నారని ఆయన పేర్కొన్నారు.ఈ జాబితాను మండల ప్రజా పరిషత్ కార్యాలయం సహా అన్ని పంచాయతీ కార్యాలయాల వద్ద అందుబాటులో ఉంచినట్లు వివరించారు.అలాగే, 394 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ తెలిపారు. వీటిలో వెంకటాద్రిపాలెం పంచాయతీ పరిధిలోని దుర్గానగర్, సీత్యాతాండ, నాన్యతాండ వంటి ప్రదేశాలు కూడా ఉన్నాయి.రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఈనెల 30న సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీఓ తెలిపారు. పోలింగ్ స్టేషన్ల ఏర్పాట్లు, ఓటర్ల జాబితాపై సూచనలు, క్లెయిమ్‌లు, అభ్యంతరాలను ఈనెల 28 నుంచి 30వ తేదీ వరకు వ్రాతపూర్వకంగా సమర్పించవచ్చని తెలిపారు. అందిన క్లెయిమ్‌లు, అభ్యంతరాలను ఈనెల 31న పరిష్కరించనున్నట్లు వెల్లడించారు.తదుపరి, సెప్టెంబర్ 2న జిల్లా ఎన్నికల అధికారులు తుది ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాను ప్రచురించనున్నారని శర్మ తెలిపారు.



# కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల యూరియా లేక రోడ్డు ఎక్కుతున్న అన్నదాతలు

జగిత్యాల జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు గంగాధర నరేష్...



**జగిత్యాల జిల్లా ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలో రైతులకు అవసరమైన యూరియాను అందించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఎమ్మార్పీఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గంగాధర నరేష్ తీవ్రంగా ఖండించారు వానకాలం సీజన్ ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా రైతులు నెల రోజులుగా యూరియా కోసం రోడ్లమీదకు వచ్చి నిరసన తెలుపుతున్నారని పేర్కొన్నారు కృత్రిమ కొరత పేరుతో బిజెపి చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండించారు ఇప్పటికైనా రాష్ట్రానికి కావాల్సిన యూరియాను తెప్పించడానికి బిజెపి ఎంపీలు కేంద్రమంత్రులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రైతులకు అండగా నిలబడాలని డిమాండ్ చేశారు రాష్ట్రానికి 9.80 లక్షల టన్నుల యూరియా అవసరముండగా కేంద్రం లక్షన్నర టన్నులు తగ్గించిందని ఆరోపించారు కేటాయించిన కోటా ను కూడా సకాలంలో సరఫర చేయకపోవడంతో తీవ్రమైన యూరియా కొరత ఏర్పడిందని తెలిపారు రైతులు సహకార సంఘాలు దుకాణాల ముందు పడి కాపులు కాస్తున్నారని కొన్నిచోట్ల తొక్కిసలాటలు కూడా జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ నుంచి రాష్ట్రానికి యూరియా అందించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరిన కేంద్రం ఉద్దేశపూర్వకంగా పట్టించుకోవడంలేదని మండిపడ్డారు కొరత కారణంగా బ్లాక్ మార్కెట్లోకి యూరియా వెళ్తుందని ఆయన పేర్కొన్నారు.

# 11 కోట్ల నిధులతో గ్రామాల్లో విద్యుత్ సమస్యలు లేకుండా చేస్తాం : కేఎల్ఆర్

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో నెలకొన్న లో వోల్టేజ్, సబ్ స్టేషన్లు, ట్రాన్స్ఫార్మర్ల కొరతతో ఇబ్బందులు పడుతున్న రైతుల సమస్యల పరిష్కార దిశగా 11 కోట్ల నిధులతో విద్యుత్ కొరత లేకుండా పనులు చేపడుతామని తెలిపిన మాజీ ఎమ్మెల్యే మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించే దిశగా చేపట్టే పనులపై విద్యుత్ శాఖ అధికారులతో చర్చించి అందుకు సంబంధించిన వివరాలతో విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కను ప్రజాభవన్లో కలిసి వివరించిన కిచెన్నగారి లక్ష్మారెడ్డి.



# ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ సంస్థ



**మందమర్రి టౌన్ ఆగస్ట్ 28 క్రైమ్ మిర్రర్:** మొదటి రోజు వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ సమస్త వారు 2000 మంది పైగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామని సంస్థ చైర్మన్ గుర్రాల శ్రీనివాస్ మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తులు కడుపునిండా భోజనం చేసి అన్నదాతా సుఖీభవ అంటూ భక్తుల ఆశీర్వదించారని ఆశీర్వాదములు అందించారని అన్నారు. అన్ని దానాల్లో అన్న దానం గొప్పదని సామాజిక కార్యక్రమాలలో అంజనీ పుత్ర సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో అంజనీ పుత్ర అన్నదాన కార్యక్రమాలకు ప్రత్యేక స్థానం ఏర్పడిందని తెలిపారు. దాదాపు వినాయక ప్రతిమ ప్రతిష్ఠించిన ప్రతిచోటా అన్నదానం తప్పనిసరయిందనీ జనాభా సంఖ్యకు అనుగుణంగా భారీగానే అన్నదానం నిర్వహించామని తెలిపారు. నోరూరించే హల్వా, జిలేబీ, ఒకవైపు.. చింతపండుతో చేసిన పులిహోర మరోవైపు. ఔరా అనిపించేలా వంకాయ మసాలా ఇంకో స్పెషల్. ఇక వెజ్ బిర్యానీ, పాలకూర పప్పు, మిక్స్డ్ వెజిటేబుల్ కర్రీ, సాంబార్, పెరుగు, టమాట, దోసకాయ చట్నీలు, పాపడాలు.. ఇదీ వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమాల్లో కనిపిస్తున్న మెనూ. వంటల విషయంలో అంజనీ పుత్ర సంస్థ ఎక్కడా తగ్గలేదని సూచించారు. అందుకు తగ్గట్టు భారీగా ఏర్పాట్లు చేశామని చెప్పారు. చిన్న చిన్న గల్లీల్లో 1500 నుంచి 2000 మంది భక్తులకు కడుపునిండా వడ్డించేందుకు ఘనంగా ఏర్పాటు చేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో అంజనీ పుత్ర సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లుసూరినేనీ కిషన్, కాసర్ల సదానందం, డైరెక్టర్ లు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



# గణనాథుడి పూజల్లో పాల్గొన్న మైలార్దేవ్పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేశ్

**గండిపేట్(క్రైం మిర్రర్):** మైలార్దేవ్పల్లి డివిజన్ పరిధిలోని మోహన్రెడ్డినగర్ బస్తీలో వినాయక చవితి సందర్భంగా పూజలు ఘనంగా జరిగాయి. మైలార్దేవ్పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేశ్ పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. ఈ పూజల్లో జంపుల భగవాన్దాస్, సంతోష్, కాంబ్లే, బొంబాయి రవి, తిమ్మప్ప, మహేష్, లక్ష్మణ్, విష్ణు, సంతోష్సింగ్, జితేష్, ఆకాష్, లోకేష్, వేదాన్, రాహుల్, సోనో, వికాస్, బస్తీ వాసులు పాల్గొన్నారు.

# ఉన్నత విద్య కోసం ఆర్థిక సహాయం



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని మాచనపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మంద భాస్కర్ కుమార్తె ఉమారాణి ఇటీవలే ఎంబీబీఎస్ పీజీ సీట్ సాధించారు. గురువారం వారు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ను హైదరాబాద్ లో మర్యాద పూర్వకంగా కలిసి ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా మంద భాస్కర్ కుమార్తె ఉమారాణి కి ఎమ్మెల్యే 25వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ డాక్టర్ అయ్యాక గ్రామీణ ప్రాంతంలో పేదలకు సేవలు అందించాలని కోరారు.

# బంగారు మైసమ్మ దేవాలయంలో కొలువుదీరిన గణనాథుడు



**గండిపేట్ : (క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధి దుర్గానగర్ లోని బంగారు మైసమ్మ దేవాలయంలో కొలువుదీరిన బొజ్జ గణపయ్య. వినాయక చవితిని నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని బంగారు మైసమ్మ దేవాలయంలో బుజ్జ గణపైన ప్రతిష్టించి ఘనంగా పూజలు జరిపించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో విఘ్నాలు తొలగిపోయి ప్రజలు ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గుండుమల్ల వీరేష్, గుండుమల్ల సంతోషిని, గుండుమల్ల అఖిల్, గుండుమల్ల అక్షయ, మల్లేష్, నవీన్, సత్తయ్య, వెంకటేష్, సాయి చరణ్, బన్నీ, వినీత్, భక్తులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# నేషనల్ క్రైస్తవ హక్కుల రక్షణ సమితి నేషనల్ వైస్ ప్రెసిడెంట్ గా డా. పీటర్ నాయక్ లకావత్

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** జాతీయ క్రైస్తవ హక్కుల రక్షణ సమితి జాతీయ రాష్ట్రస్థాయి సమావేశంలో క్రైస్తవ హక్కుల రక్షణ సమితి నేషనల్ ప్రెసిడెంట్ బిషప్. డా. జన్ను యిర్మీయా ఆధ్వర్యంలో జరిగిన జాతీయ సమావేశంలో నేషనల్ కో-ఆర్డినేటర్ మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు.రెవ. పి. విలియంకేరి ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన మరియు హనుమకొండ జిల్లా ఇన్చార్జి.రెవ.పి. థామస్ రెడ్డి నేషనల్ ఉపాధ్యక్షులు వరంగల్ జిల్లా అధ్యక్షులు రెవ.డా. జూపాక యాకోబు ఆధ్వర్యంలో ఘనముగా ఏర్పాటు చేసిన జాతీయ రాష్ట్ర స్థాయి సమావేశం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా క్రైస్తవ హక్కుల రక్షణ సమితి వ్యవస్థాపకులు. నేషనల్ ప్రెసిడెంట్. బిషప్ డా జన్ను యిర్మీయా నేషనల్ ట్రెజరర్ బ్రదర్ మాట్ల రాజు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ కమిటీ లోనికి కొందరిని తీసుకొని వారికి పదవి బాధ్యతలను అప్పగించడం జరిగినది. ఈ నేపథ్యంలో బిషప్. డా. పీటర్ నాయక్ లకావత్ ని జాతీయ ఉపాధ్యక్షులు మరియు దక్షిణ భారతదేశ ఇన్చార్జిగా బిషప్. డా. కొల్లూరి అరుణ్ డానియల్ ని జాతీయ సలహాదారులుగా పాస్టర్ సునీల్ పిడుగును జాతీయ అధికార ప్రతినిధిగా పాస్టర్ పురుషోత్తంను జాతీయ ఆర్గనైజింగ్ సెక్రటరీగా పాస్టర్ నాగిని నర్సింగ్ రావును జాతీయ మీడియా కన్వీనర్ గా పాస్టర్ బక్కూరి క్రాంతి కుమార్ ను జాతీయ ప్రచార కన్వీనర్ గా పాస్టర్ రత్నం జకరయ్యను జాతీయ సలహాదారులుగా



కె. సదానందం జాతీయ సలహాదారులుగా పాస్టర్ యోనాను జాతీయ సలహాదారులుగా పాస్టర్ అమ్మ ప్రేమలతను తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం ఇన్చార్జిగా పాస్టర్ నడికుంట తిమోతి రమణను జాతీయ మీడియా కన్వీనర్ గా పాస్టర్ అమృత్ కుమార్ ను జాతీయ సంస్కృతిక సంయుక్త కార్యదర్శిగా పాస్టర్ మోర్తాతి హరీష్ ను జాతీయ సంస్కృతిక నిర్వహణ సంయుక్త కార్యదర్శిగా పాస్టర్ శ్రీమల్లే రాములును జాతీయ కార్యవర్గ సభ్యులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు బిషప్. డా. పీటర్ నాయక్ మీడియాకు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు క్రైస్తవ హక్కుల రక్షణ సమితి నేషనల్ కల్చరల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బ్రదర్ జన్ను జోషి బోయాజ్ నేషనల్ అడ్వైజర్ పాస్టర్ జన్ను ఏసుపాదం నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ బ్రదర్ గుంటుకు రమేష్, తెలంగాణ రాష్ట్ర అడ్వైజర్ బ్రదర్ ఎడ్ల కన్నయ్య బ్రదర్ గుంటుకు ప్రవీణ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## సత్తుపల్లి మండలం చిన్న పాకాలగూడెం గ్రామంలో విషాద ఘటన

- చిన్నారి ప్రాణం బలిగొన్న పాముకాటు
- చిన్నారి లోహిత మృతదేహానికి నివాళులర్పించిన మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** సత్తుపల్లి మండలం చిన్న పాకాలగూడెం గ్రామానికి చెందిన గౌర గోపి, మౌనిక దంపతుల చిన్న కుమార్తె లోహిత (5) కట్ల పాము కాటు కారణంగా చనిపోయిన దురదృష్టకర ఘటన చోటు చేసుకుంది. గోపి, మౌనిక దంపతులు తమ పిల్లలతో కలిసి ఇంట్లో కింద నిద్రిస్తుండగా ఇంట్లోకి ప్రవేశించిన కట్ల పాము తల్లి మౌనిక, ఆమె పక్కన నిద్రిస్తున్న లోహితను కాటు వేసింది చిన్నారి మృతిచెందింది. తల్లి మౌనిక పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స నిమిత్తం ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. ఈ సంఘటన తెలుసుకున్న సత్తుపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ వారి నివాసానికి వెళ్లి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా హరికృష్ణారెడ్డి, అద్దంకి అనిల్, చాంద్ పాషా, దుగ్గిరాల రవి, షేక్ ఖాసీం తదితరులు హాజరై సంతాపం వ్యక్తం చేశారు.

## మహిళా ఉద్యోగుల కొరకు శిశు సదనము,బైక్ షెడ్డు ను ప్రారంభించిన జనరల్ మేనేజర్




**మందమర్రి టౌన్ ఆగస్టు 28 క్రైమ్ మిర్రర్:** మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో క్రేచ్ శిశు సదనము,మహిళా ఉద్యోగుల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మోటర్ బైక్స్ పార్కింగ్ షెడ్డును గురువారం జనరల్ మేనేజర్ జి దేవేందర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్థలో మహిళా ఉద్యోగులు రోజు రోజుకు పెరుగుతున్న తరుణంలో వారి సౌకర్యార్థం శిశు సదనము ను నూతనంగా జీఎం ఆఫీసు ప్రాంగణం లో ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ శిశు సదనము ఆరు ఏళ్ల లోపు పిల్లలను, కేర్ టేకర్ దగ్గర ఉండి చూసుకుంటారాని , మంచి వాతావరణం , ఆట బొమ్మలు, బెడ్స్, విలాసవంతంగా రూమ్ లు ఏర్పాటు చేశామని అన్నారు.అలాగే మహిళా ఉద్యోగులు మోటర్ బైక్స్ నిలుపుకోవడానికి షెడ్డును ఏర్పాటు చేశామని తెలిపారు.మహిళా ఉద్యోగులు మాట్లాడుతూ, ఈ శిశు సదనము ఏర్పాటు చేయడం వల్ల మాకు ఎంతో ఆనందంగా ఉందని మహిళా ఉద్యోగులు జీఎం కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సదనము ఏర్పాటు చేయడం వల్ల మాకు పని ఒత్తిడి చాలా వరకు తగ్గుతుందని, మేము ఇంకా రెట్టింపు ఉత్సాహంతో పని చేయగలుగుతామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం విజయ ప్రసాద్, ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ బి సుదర్శనం, సిఎంఓఏ ఐ ప్రెసిడెంట్ రమేష్,పర్సనల్ మేనేజర్, ఎస్ శ్యాంసుందర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ భూ శంకరయ్య, సివిల్ ఎస్ ఈ రాము, డిజిఎం ఎఫ్ అండ్ ఏ, ఆర్ వి ఎస్ ఆర్ కె ప్రసాద్, ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతి జ, ఐఈడి ఎస్ఇ కిరణ్ కుమార్, సివిల్, ఎస్ఇ శ్రీధర్, గుర్తింపు సంఘం నాయకులు, జీఎం ఆఫీస్ అధికారులు, సివిల్ డిపార్ట్మెంట్ అధికారులు, సూపర్వైజర్లు మహిళా ఉద్యోగులు, జీఎం ఆఫీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

- అనుదీప్ దురిశెట్టి
- వరద వర్షం ప్రభావిత ప్రాంతాలలో ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు
- అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెం. 1077, 9063211298 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు
- రామకృష్ణాపురం చెరువు వరద ప్రవాహాన్ని దంసలాపురం ప్రధాన రహదారి వద్ద పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో చింతకాని మండలం రామకృష్ణాపురం చెరువు అలుగు పారి ఉధృతితో ప్రవహిస్తున్న ఖమ్మం బోనకల్ ప్రధాన రహదారి లోని ధంసలాపురం వద్ద గురువారం వరద ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వాహనాల రాకపోకలు ప్రజలు బ్రిడ్జ్ దాటకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మట్లాడుతూ అధికంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అధికారులు పూర్తి సంసిద్ధతతో స్థానికంగా ఉంటూ పని చేయాలని అన్నారు. అధికారులు సమన్వయంతో వర్షం వరదను అంచనా వేస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.

భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామని ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే కంట్రోల్ రూమ్ నెంబర్లు 1077 వాట్సాప్ సెల్ నెంబర్ 9063211298 లను వర్షం వరద ప్రభావిత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సూచించారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఎస్డిఆర్ఎఫ్ ఎన్డిఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో స్థానికంగా కురుస్తున్న వర్షాలకు చెరువులు అలుగులు పారే అవకాశం ఉందని ప్రజలు స్వీయ జాగ్రత్తలు పాటించాలని సూచించారు.వర్షాల సమయం కాబట్టి రోడ్డు పైకి ప్రజలు అనవసరంగా రావద్దని అన్నారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో నీటి వనరులు తెగిపోకుండా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఉధృతంగా ప్రవహించే వాగులు చెరువుల సమీపంలోని రోడ్లు వంతెనలపై రాకపోకలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని దీనికి సంబంధించి తహసీల్దార్లు ఎంపిడిఓలు పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పరిస్థితులను సైతం తట్టుకునేలా అధికారులు సిద్ధం కావాలని కలెక్టర్ ఆదేశించారు.కలెక్టర్ వెంట ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్ కార్పోరేటర్ మేడరపు వెంకటేశ్వర్లు వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.





## చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రి సమస్యల్ని పరిష్కరించాలి..

**చౌటుప్పల్, ఆగస్టు 28, (క్రైమ్ మిర్రర్):** సిఐటియు జిల్లా కమిటీ పిలుపుమేరకు గురువారం చౌటుప్పల సిఐటియు ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఎండి పాషా మాట్లాడుతూ... చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఈసీజీ మహిళ టెక్నీషియన్ లేకపోవడం వలన ఆసుపత్రికి వచ్చేటువంటి మహిళలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. చౌటుప్పల్ లో పెద్ద పెద్ద కంపెనీలు ఉండడం వలన జాతీయ ప్రధాన రహదారి 65 వెంట జరిగే రోడ్డు ప్రమాదాలతో ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చే పేద ప్రజలకు కనీసం ఎక్స్‌రేలు కూడా తీసి ఇవ్వలేని పరిస్థితి ఉందని అన్నారు. అంతేకాకుండా చౌటుప్పల్ పరిసర ప్రాంతాల షుగర్ (మధుమేహం) ఉన్న రోగులుకు ఇన్సులిన్, మందులు కూడా అందుబాటులో లేక పేద ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. వెంటనే జిల్లా ఆసుపత్రి అధికారులు స్పందించి చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్, బత్తుల దాసు, గడ్డం వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహ ఆలయం లో విఘ్నేశ్వరుని మొదటి పూజలు

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం మండలం రావిర్యాల, జన్మయిగూడలో శ్రీ క్షేత్రగిరి లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో వింగేశ్వరుని పూజలో పాల్గొన్న దంపతులు ఏర్కలి సహదేవ్ దంపతులు మరియు నక్క సురేష్ దంపతులు కలిసి వినాయకుని మొదటి రోజు పూజ పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తులు గ్రామ ప్రజలు రైతులు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో విరజిల్లలని ఎ అడ్డంకులు ఉన్న తొలగిపోవాలని విఘ్నేశ్వరున్ని ప్రార్థించామన్నారు. విఘ్నేశ్వరుని పూజలో ఆలయ మాజీ చైర్మన్ గోనెమోని శివశంకర్ ముదిరాజ్ డెవలప్మెంట్ కమిటీ మెంబర్స్ పిట్టల శ్రీశైలం ఉప్పునూతల యాదయ్య కందికంటి బాబులు శ్రీశైలం పూజలో మరియు భక్తులు పాల్గొన్నారు.



# గణేష్ నిమజ్జనం ఏర్పాట్ల పరిశీలన

**మున్సిపల్ కమిషనర్ జి. వెంకటరామ్ రెడ్డి**

**చౌటుప్పల్, ఆగస్టు 28, (క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశానుసారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని గణేష్ నిమజ్జనం సందర్భంగా మండలంలోని పెద్ద కొండూరు గ్రామ చెరువు ప్రాంతాన్ని మున్సిపల్ కమిషనర్ జి. వెంకటరామ్ రెడ్డి గురువారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సెప్టెంబర్ 5, 6 తేదీలలో చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని విగ్రహాలను నిమజ్జనం పెద్ద కొండూరు చెరువు లో చేయుటకై నిర్ణయించినట్లు తెలిపారు. చెరువు కట్టమీద ఉన్నటువంటి పిచ్చి మొక్కలను, ముళ్ళచెట్లను తొలగించి, రోడ్డు కు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేసినట్లు తెలిపారు. గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగే విధంగా చూడాలని, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. చెరువులో నీటి మట్టం ఎక్కువగా ఉన్నందున సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. రోడ్డు వెంట ఉన్న గుంతలను సరి చేసుకుని బారికేడ్లను ఏర్పాటు



చేయాలని ఆర్ అండ్ బి ఏఈ కి సూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ అంజయ్య , ఆర్ ఓ శ్రీధర్ రెడ్డి, ఎస్ ఐ హనుమాన్ ప్రసాద్, పర్యావరణ ఇంజనీర్ రేణు కుమార్, పెద్ద కొండూరు పంచాయతీ సెక్రెటరీ శ్రీశైలం , టిడబ్ల్యూఐ లు సంతోష్, సునిల్, జవాన్ అంజయ్య పాల్గొన్నారు.

# చౌటుప్పల్ లో జంతు జనన నియంత్రణ కార్యక్రమం





**- వీధి కుక్కలకు స్టెరిలైజేషన్, వ్యాక్సినేషన్**

**- పట్టణ ప్రజలు వీధి కుక్కల పట్ల జాగ్రత్తగా ఉండాలి**

**- పాఠశాలల యాజమాన్యాలు, వీధి కుక్కల పట్ల అప్రమత్తతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి**

**- మున్సిపల్ కమిషనర్ వెంకటరామ్ రెడ్డి**

**చౌటుప్పల్, ఆగస్టు 28, (క్రైమ్ మిర్రర్):** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోనీ వీధుల్లో వీధికుక్కల సంఖ్య పెరుగుతుండటంపై నివాసితుల నుండి పెరుగుతున్న ఆందోళనలకు ప్రతిస్పందనగా జంతు జనన నియంత్రణ కార్యక్రమం చేపట్టినట్లు మున్సిపల్ కమిషనర్ వెంకటరామ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకటరామ్ రెడ్డి మాట్లాడుతూ... పట్టణ కేంద్రంలోని వివిధ వార్డుల్లో ఉన్న వీధి కుక్కల బెడద కారణంగా గురువారం 7,17,18,14వ వార్డులలో స్వతంత్ర అనిమల్ వెల్ఫేర్ సొసైటీ వారి సహకారంతో మొత్తం 29 వీధి కుక్కలను పట్టినట్లు తెలిపారు. పట్టిన వీధి కుక్కలకు కేవలం స్టెరిలైజేషన్, వ్యాక్సినేషన్ చేసిన తర్వాత మళ్లీ వాటిని పట్టుకున్న ప్రదేశంలోనే వదిలిపెడతారని తెలిపారు. పట్టణ ప్రజలు వీధి కుక్కల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ప్రత్యేకంగా చిన్నపిల్లలు వీధి కుక్కల బారిన పడకుండా కుటుంబ పెద్దలు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాలల యాజమాన్యాలు వీధి కుక్కల పట్ల అప్రమత్తతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని అన్నారు. యువజన సంఘాలు, ప్రతి పౌరుడు బాధ్యతగా భావించి చిన్న పిల్లల్ని వీధి కుక్కల బారిన పడకుండా రక్షించుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో స్వతంత్ర ఎనిమల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి డాక్యాచర్స్, పర్యావరణ ఇంజనీర్ రేణు కుమార్, జవాన్ నరసింహ, సిబ్బంది నరసింహ, అంజయ్య, నరసింహ పాల్గొన్నారు.

# సంగెం ప్రభుత్వ పాఠశాలకు ఆర్థిక సహాయం..!

- సహకరిస్తే నూతన భవనం కట్టిస్తానని వెల్లడి.
- ప్రముఖ కాంట్రాక్టర్ యెన్నం గోపాల్ రెడ్డి ఉదారత.

**కేశంపేట (క్రైమ్ మిర్రర్):** ప్రముఖ కాంట్రాక్టర్ , ప్రసూన్ కన్స్ట్రక్షన్ యజమాని యెన్నం (సంగెం) గోపాల్ రెడ్డి ఉదారత చాటుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ఆయన స్పందించారు. ఈ మేరకు మంగళవారం కేశంపేట మండలం సంగెం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పాటు పాఠశాల ప్రధానోపాద్యాయుడు చంద్ర శేఖర్ తో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా నూతన పాఠశాల భవనం ప్రారంభమైనప్పటికీ నిధులు రాకపోవడంతో కాంట్రాక్టర్లు మధ్యలోనే పనిని నిలిపి వేసినట్లు, దీంతో పాఠశాలలో విద్యార్థులకు మరుగుదొడ్లతో పాటుగా పాఠశాల ప్రహరీ గోడ లేకపోవడం తదితర అంశాలు ఆయన దృష్టికి వచ్చాయి. దీంతో స్పందించిన ఆయన ప్రస్తుతానికి రూ.25 వేలను నగదును మరుగుదొడ్ల మరమ్మతు, ప్రహరి తో పాటు పాఠశాలలో



తాగునీటి కోసం పైప్ లైన్ పనుల కోసం అందించారు. తాత్కాలికంగా విద్యార్థుల కోసం సౌకర్యాలు కల్పించడానికి ముందుకు వచ్చిన ఆయన పార్టీలకు అతీతంగా అందరూ సహకరించినట్లయితే గ్రామ పరిధిలో తన కుమారుడు యెన్నం ప్రసన్ కుమార్ రెడ్డి స్మారకార్థం అన్ని హంగులతో కూడిన పాఠశాల భవనాన్ని నిర్మించి ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

# మహాధర్నాను జయప్రదం చేయండి



**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి**

**చౌటుప్పల్, ఆగస్టు 28, (క్రైమ్ మిర్రర్):** ప్రజాసమస్యల పరిష్కారంకై తహసీల్దార్ కార్యాలయం ముందు సెప్టెంబర్ 1న నిర్వహించే మహా ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... చౌటుప్పల్ మండల వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని వచ్చే నెల సెప్టెంబర్ 1న చౌటుప్పల మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న మహా ధర్నాలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. గురువారం స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవనంలో సిపిఎం చౌటుప్పల మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కమిటీ సభ్యులు రాగిరి కిష్టయ్య అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ... గ్రామాల్లో పాలకపక్షం లేకపోవడం వల్ల అనేక సమస్యలు పేరుకుపోయాయని అన్నారు. ప్రధానంగా మంచినీళ్లు, విద్యుత్తు, మురికి కాలువలు లాంటి సమస్యలు గ్రామాలలో పెద్ద ఎత్తున తిష్ట వేశాయని అన్నారు. ఇటీవల ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రోడ్లు గుంతలుగా ఏర్పడ్డాయని అన్నారు. గుంతలుగా ఏర్పడిన రోడ్లను మరమ్మతులు చేసే వారు కరువయ్యారని అన్నారు. మండలంలో ఉన్న విషపూరితమైన కెమికల్ కంపెనీలతో వచ్చే విష కాలుష్యంతో ఊపిరితిత్తులు, గుండె సమస్యలు, కిడ్నీ సమస్యలు, కాళ్ల నొప్పులు, కీళ్ల నొప్పులతో అనేక రకాలుగా ప్రజలే ఇబ్బంది పడుతున్న వారిని పట్టించుకునే నాధుడే లేడని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామ సమస్యలను పరిష్కరించమంటే అప్పులు చేసి ఎంతకాలం పనులు చేపించాలని ఆవేదన పడుతున్నారని అన్నారు. గ్రామాల ఇన్‌ఛార్జ్ అధికారులు పేరుకు తప్ప వారు గ్రామాలను సందర్శించే పరిస్థితి లేదని విమర్శించారు. మరో పక్క కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చారని ఒకటి రెండు తప్ప ఏ ఒక్కటి సరిగ్గా అమలు జరపలేదని అన్నారు. గ్రామాలలో పెన్షన్స్, అందరికీ ఇందిరమ్మ ఇల్లు, వ్యవసాయేతర కుటుంబాలకు 12,500 రూపాయలు, దళితులకు అంబేద్కర్ పథకం, గ్యాస్ సబ్సిడీ, మహిళలకు 2500 ఆర్థిక సహకారం లాంటివి అమలు చేయడం లేదని అన్నారు. ఈ వాగ్దానాలను అమలు చేయాలని, ప్రజా సమస్యలు పరిష్కరించాలని తహశీల్దార్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాలో రైతులు, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు, కార్మికులు, మహిళలు, యువకులు , పేదలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు తడక మోహన్, చింతల సుదర్శన్, బోయ యాదయ్య, మండల కమిటీ సభ్యులు అంతటి అశోక్, చెరుకు లక్ష్మమ్మ, పల్లె మధు కృష్ణ, ఆదిమూలం నందీశ్వర్, జక్కిడి దేవేందర్ రెడ్డి, కొండే శ్రీశైలం, బోదాస్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# గాంధీ పార్క్ లో గణనాథుడికి ఘనంగా పూజలు..

**- ఉత్సవ కమిటీ అధ్యక్షుడు బత్తుల శ్రీశైలం గౌడ్**

**చౌటుప్పల్, ఆగస్టు 28, (క్రైమ్ మిర్రర్):** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని చిన్న కొండూరు రోడ్డులోని గాంధీ పార్క్ ఆవరణలో గణేష్ విగ్రహాన్ని శివాజీ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించి గణనాథుడికి ఘనంగా పూజలు చేశారు. వినాయక చతుర్థి సందర్భంగా అతిపెద్ద గణేష్ విగ్రహాన్ని ప్రతిష్టించి ఘనంగా పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు బత్తుల శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... వినాయక పండుగను కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు కలిసి జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తొమ్మిది రోజులపాటు విగ్రహాన్ని భక్తిశ్రద్ధలతో పూజించవలేనన్న యువత భక్తి భావం ఏర్పడడం వలన భవిష్యత్తులో యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ అధ్యక్షుడు గుజ్జుల సురేందర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, రామాలయం కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, పోలోజు శ్రీధర్ బాబు, తాడూరు పరమేష్, మంచి కంటి భాస్కర్, మాజీ గ్రంథాలయం చైర్మన్ ఉడుగు మల్లేష్ గౌడ్, మోగుదాల రమేష్ గౌడ్, జక్కర్తి శేఖర్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి, ఊడుగు వెంకటేష్, రాజపేట అశోక్, మల్లేష్ గౌడ్, కాసుల వెంకటేశం, అన్నమోని గోవింద్ రాజ్, బొడ్డు రాజేందర్ రెడ్డి, పోలోకి భాస్కర్, మహిళా భక్తులు, పూజారి పెద్ది సుధాకర్ శర్మ పాల్గొన్నారు.

# దండు మల్కాపురం కుమ్మరి సంఘం నూతన కమిటీ ఎన్నిక

**చౌటుప్పల్, ఆగస్టు 28, (క్రైమ్ మిర్రర్):** చౌటుప్పల్ మండలం, దండు మల్కాపురం గ్రామంలో గ్రామ కుమ్మర సంఘం కమిటీని చౌటుప్పల్ మండల కుమ్మరి సంఘం కన్వీనర్ సిలివేరు శ్రీనివాస్, కో కన్వీనర్లు తాడూరు వెంకటేష్, సిలివేరు వెంకటేష్, సిలివేరు నరేష్, తిగుళ్ళ నరసింహ, అంజయ్య ల ఆధ్వర్యంలో గురువారం గ్రామ నూతన కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. దండు మల్కాపురం గ్రామ నూతన అధ్యక్షులుగా మల్కాజిగిరి నరసింహ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ప్రధాన కార్యదర్శిగా సిలువేరు గణేష్, గౌరవ అధ్యక్షులుగా మల్కాజ్‌గిరి బాబు, అంజయ్య, సిలువేరు వెంకటేశం, కాశయ్య, ఉపాధ్యక్షులుగా సిలువేరు బిక్షపతి, కోశాధికారిగా మల్లేశం, కార్యదర్శిగా మల్కాజ్‌గిరి గిరివర్ధన్ లను ఎన్నుకోవడం జరిగిందని చౌటుప్పల్ మండల కుమ్మరి సంఘం కన్వీనర్ సిలువేరు శ్రీనివాస్ తెలిపారు . ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మల్కాజ్‌గిరి నరసింహ మాట్లాడుతూ... కుమ్మరి కులంలో ఉన్న సమస్యల గురించి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తన ఎంపికకు సహకరించిన గ్రామ కులస్తులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ మల్కాజ్‌గిరి కృష్ణ, శంకర్, పాపయ్య, నరసింహ, కాశయ్య, లింగస్వామి, శ్రీశైలం, అంజయ్య, మల్లేష్ తదితర కుమ్మరి పెద్దలు పాల్గొన్నారు.